## గౌరవనీయన్యాయమూర్తి శ్రీ ఎం.ఎస్ రామచంద్రరావు

## + సివిల్ రివిజన్ పిటిషన్ నెం. 5092 మరియు 5093/2014

తేదీ.19.08.2019.

#బండారు వెంకటేశ్వర్లు మరియు ఇంకొకరు,తండ్రి. శాంబయ్య,

వయస్సు: 40 సంవత్సరాలు,వృత్తి: వ్యాపారము ....... అప్పీలుదారులు

వర్సెస్

మాల్గిరెడ్డి రామ్ రెడ్డితండ్రి:నాగిరెడ్డివయస్సు: 65 సంవత్సరాలు,

వృత్తి: వ్యవసాయము,నివాసము:. నాగిరెడ్డిగూడెం గ్రామం,

నేరేడుచెర్ల మండలము,నల్గొండ జిల్లా ........ ప్రతివాది

అప్పీలుదారు తరపు న్యాయవాది: శ్రీ వి. వేణుగోపాల రావు

ప్రతివాది తరపు న్యాయవాది: పి. రాజశేఖర్

నమూనా:

ప్రధాన సారాంశము:

?అనులేఖనాలు:

## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎంఎస్ రామచంద్రరావు

## సివిల్ రివిజన్ పిటిషన్ నెంబర్లు. 5092 మరియు 5093 /2014

**ఉమ్మడి ఉత్తర్వు:**

ఈ రెండు సివిల్ రివిజన్ పిటిషన్లు జూనియర్ సివిల్ జడ్జి హుజూర్ నగర్ ఓ.ఎస్.నెంబర్లు.221 మరియు 222/2009 లో జారీ చేసిన ఉత్తర్వుల నుండి ఉత్పన్నమైనవి , ప్రతివాది దాఖలు చేసిన పత్రాన్ని చట్ట ప్రకార స్వాధీనము కొరకు జిల్లా రిజిస్ట్రార్ ఆఫ్ స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ విభాగానికి పంపాలని ఆదేశించింది..

2. పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీ వి. వేణుగోపాల్ రావు, ఇండియన్ స్టాంప్ యాక్ట్, 1899 లోని సెక్షన్ 33 ప్రకారం (సంక్షిప్తంగా, "చట్టం"), ఈ పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు మాత్రమే పంపించవచ్చని, జిల్లా రిజిస్ట్రార్ స్టాంపులు, నల్గొండ జిల్లా కు కాదని వాదించారు.

చట్టం లోని సెక్షన్లు 38 నుండి 42 క్రింద జిల్లా కలెక్టర్ యొక్క అధికారాలను జిల్లా రిజిస్ట్రార్ కు అప్పగించుచూ, చీఫ్ కంట్రోలింగ్ రెవెన్యూ అథారిటీ మరియు కమిషనర్ మరియు రిజిస్ట్రేషన్

మరియు స్టాంపుల ఇన్స్పెక్టర్. జనరల్ జారీ చేసిన నోటిఫికేషన్ నెం. జి/5205/2016, తేదీ 11.10.2016 న ప్రతివాది తరపు న్యాయవాది అయిన శ్రీ పి. రాజశేఖర్ తరపున హాజరైన న్యాయవాది శ్రీ వై. చంద్రశేఖర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

జి. రమేష్ వి. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, నల్గొండ జిల్లా ,ప్రచురితమైన సింగిల్ జడ్జి తీర్పుపై ఆధారపడాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోరినప్పటికీ జిల్లా కలెక్టర్ మాత్రమే చట్టం నందలి సెక్షన్ 33,38 మరియు 40 క్రింద చర్యలు తీసుకోనవలెను, ఆ సమయంలో సర్క్యులర్, తేది 11.10.2016 న ఉనికి లో లేనందున చెప్పిన తీర్పు వర్తించదు.

1 2006 (6) ఎ.ఎల్.టి. 1365. అందువల్ల, నేను రివిజన్ లో ఎటువంటి విశిష్టతను కనుగొనలేదు.

6. దీని ప్రకారంగా, సివిల్ రివిజన్ పిటిషన్లు రెండూ కొట్టివేయబడినాయి.ఖర్చులు లేవు.

రెండు రివిజన్ పేటిషన్లు లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే ముగిసినట్లే.

**ఎంఎస్ రామచంద్రరావు, న్యాయమూర్తి .**

ఆగష్టు 19,2019.

ఎల్ఆర్ కాపీ గుర్తించాలి–అవును.

mar